# జమీన్ రైతు

ESTD. 1930
Regd No. H. NL.18
సంపుటి: 61 సంచిక: 1
5-1-1990
నెల్లూరు
శుక్రవారం
12 పేజీలు రూ 1.50

స్థాపకులు: నెల్లూరు వెంకట్రామానాయుడుగారు • సంపాదకుడు : నెల్లూరు డోలేంద్రప్రసాద్ • మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి




## స్వతంత్రుల ఫ్రంట్ సభానాయకుడు జె. కె. రెడ్డి

నెల్లూరు ఎమ్మెల్యే శ్రీ జె. కె. రెడ్డి శాసనసభలో స్వతంత్రుల ఫ్రంట్ సభానాయకుడిగా ఎన్నికైనాడు. మన శాసనసభలో తెలుగుదేశం తర్వాత అతి పెద్ద ప్రతిపక్షం ఈ స్వతంత్రుల ఫ్రంట్. 10 మంది ఎమ్మెల్యేలున్నారు ఇందులో. అందరూ కలిసి సభవరకు ఒక గ్రూపుగా వ్యవహరించాలని నిర్ణయించు

—తరువాత 7 వ పేజీలో

# స్పీకర్ ఎంపికతో అసంతృప్తి మొదలు?

నక్సలైట్ల కిడ్నాపింగ్ సమస్యను రాజకీయంగా పరిష్కరించి దేశవ్యాప్తంగా ప్రశంసలందుకొన్న ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, స్పీకర్ ఎంపికద్వారా పార్టీపై తన పట్టును మరింత పదిలంచేసుకున్నారు. స్పీకర్ పదవికోసం చాలా మంది నాయకులు చాలావిధాలుగా ప్రయత్నించారు. చివరినిముషం వరకు తన మనసులోని అభిప్రాయాన్ని ఎవరికీ బయటపెట్టకుండా రామచంద్రారెడ్డిగారిని ఎంపిక చేయించారు చెన్నారెడ్డి. ఢిల్లీ నుంచికూడా ఆయనకి నిర్ణయంలో పెద్దగా అవరోధాలు ఎదురు కాలేదు.

రామచంద్రారెడ్డిగారు సీనియర్ లెజిస్లేటర్. ఒడిదుడుకులెరుగని రాజకీయవాది. సౌమ్యుడు; విద్యావంతుడు; లెజిస్లేచర్ నిబంధనలు, స్పీకర్ విధులు క్షుణ్ణంగా తెలిసినవాడు; సర్వామోదం పొందిన

> హైదరాబాదు
> వార్త కథనం

నియామకం అయినది. ప్రతిపక్షాలుకూడా ఆయనపేరు విని సంతోషించాయి.

అయితే పార్టీలోఅంతర్గతంగామాత్రం స్పీకర్ ఎంపిక చెన్నారెడ్డిపట్ల అసంతృప్తి, విమర్శకు దారితీసింది. వ్యక్తిగా రామచంద్రారెడ్డిగారిపట్ల ఎవరికీ ఏ అభ్యంతరం లేకపోయినా-ముఖ్యమంత్రి, పిసిసి అధ్యక్షుడు, స్పీకర్లుముగ్గురూ తెలంగాణా ప్రాంతవాసులుకావడం అన్యాయమని పార్టీనాయకులు ఆరోపిస్తున్నారు. నిజానికి చెన్నారెడ్డి స్పీకరుకు శ్రీ కె. ఇ. కృష్ణమూర్తిని నియమించాలని మొదట తలపోశారట; కానీ శ్రీ విజయభాస్కర రెడ్డి అది ససేమిరా జరగడానికి లేదని భీష్మించుకుని కూర్చున్నారు. కర్నూలు జిల్లా రాజకీయాలలో వీరిద్దరి సయోధ్య ఎన్నికల వరకేపరిమితమైపోయింది. గ్రామస్థాయిలో వర్గాలు రెండూ

—తరువాత 7 వ పేజీలో



## పిసిసి ప్రచార విభాగ సారథి సుబ్బరామరెడ్డి

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రచార విభాగం అధిపతిగా శ్రీ తిక్కవరపు సుబ్బరామరెడ్డి నియమితులైనారు. మామూలు పరిస్థితులలో పెద్దగా ప్రాధాన్యతలేని పదవి; కాని సుబ్బరామరెడ్డి నియామకంతో దానికి విశేష ప్రాధాన్యత సిద్ధిం

—తరువాత 7 వ పేజీలో




# కృతజ్ఞతలు

పిలిచినతోడనే తమ పనులను పక్కనపెట్టి మా థియేటరు వెంకటరమణ 70 ప్రారంభోత్సవానికి విచ్చేసి ఆశీర్వదించిన

**కళాబంధు తిక్కవరపు సుబ్బరామరెడ్డిగారికి**

ఎన్నో షూటింగుల ఒత్తిడిని వదిలి, శ్రమకోర్చి, విచ్చేసిన సినీహీరో,

**క్రేజీస్టార్ డి. వెంకటేష్‌గారికి**

మా ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన అధికారులకు, పురప్రముఖులకు-ఎంతో ఓపికగా మా కార్యక్రమాన్ని తిలకించి జయప్రదంచేసిన సింహపురి ప్రజలకు-శుభాకాంక్షలందజేసిన స్నేహితులకు థియేటరువద్ద ప్రశాంతతను చేకూర్చిన పోలీసు సిబ్బందికి-అందరికీ మా కృతజ్ఞతాంజలులు.

సింహపురీయుల ఆదరాభిమానాలను ఆకాంక్షిస్తూ-

యాజమాన్యం

# వెంకటరమణ 70

ఎయిర్‌కండిషన్డ్ డీలక్స్ థియేటర్

దర్గామిట్ట :: నెల్లూరు

ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజిలో 52 వేలమంది నిరుద్యోగులు

# నిరుద్యోగులు వేలల్లో వుంటే వుద్యోగాలు పదుల్లోవున్నాయి!

నెల్లూరుజిల్లాలో ఎంప్లాయిమెంట్ ఎక్ఛేంజిలో నమోదుచేసుకున్న నిరుద్యోగుల సంఖ్య 60 వేలకు పైబడింది. వరం ఐదు అంతమాటికి సర్కారుదారి లెక్కం ప్రకారం 51 వేల 229 మంది ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్నారు. వీరిలో డిగ్రీ చదివినవారు 8087 మందివుంటే, ఐటిఐ, ఇంజనీరింగ్ డిప్లొమాలు పొందినవారు 3006 మంది వున్నారు. నిరుద్యోగులలో అధిక సంఖ్యాకులు మెట్రిక్ లేదా ఇంటర్ వరకు చదివినవారు. వారిసంఖ్య 39,905. రిజర్వేషనులవల్ల హరిజనులకు ఉద్యోగావకాశాలు పెరిగిపోయాయన్న అందోళన ఒక ప్రక్క జరుగుతున్నప్పటికి, 8981మంది హరిజనులు ఉద్యోగాలకోసం ఎదురుచూస్తున్నారు. కొన్నిసార్లు కొన్ని ఉద్యోగాలకు అభ్యర్థులే దొరకక సంవత్సరాలతరబడి పోస్టులను ఖాళీగా పెట్టివుంచే గిరిజనులలో కూడా 482 మందికి ఉద్యోగాలు దొరకలేదు. అయితే టీచర్లు, డ్రైవర్లు, నర్సుల వంటి కోర్సులుఉపయోగపడతే చదువు చదివిన వారు గిరిజనులలో ఎవరూ లేరట. ఐటిఐ, ఎల్ ఎం ఇ ం వంటి కోర్సుల ఉత్తీర్ణుల 50 మందిమాత్రం వున్నారు.



స్త్రీలకు సంబంధించి నిరుద్యోగుల సంఖ్య 10వేలు గిరిజనులలో అతి తక్కువ. 22 మంది స్త్రీలు మాత్రమే నిరుద్యోగినులుగావున్నారు. హరిజనులలో వీరి సంఖ్య 1062.

నిరుద్యోగుల సంఖ్య వేలలోవున్నా,

—10 వ పేజీలో






## సణుగుడు

- కొత్త సంవత్సరంలో పాత వికారాలు
- డాక్టర్ జె పి స్పెషల్ గ్రీటింగ్
- పూటకూళ్ల ఇల్లుగా మారిన నెల్లూరు క్లబ్

"పేరు మారినా, రూపుమారినా ఏమి మారిందీలోకంలో" అని నిర్వేదపడ్డాడు కవిపుంగవుడు కాళోజీ. ఒక్కపేరుకాదు, ఎన్నెన్నిమారినా, రోజు ముదిరి పళ్ళు వంగిపోయినా మనలో మార్పనేదే వుండటంలేదు. ఎన్ని కొత్తసంవత్సరాలు వచ్చిపోయినా, పాత వికారపుటలవాట్లు, వికృత చేష్టలు మనల్ని వదలిపోవటంలేదు. ఈ న్యూఇయర్ కి లోనూ అంతే!

బ్రిటీషువారు మన కంటించిపోయిన వికారపు వ్యసనం - ఏపిల్ పండ్లు, పూలమాలల సంతర్పణ పై ఆఫీసర్‌కు క్రింది ఆఫీసరు, క్రింది ఆఫీసరుకు ఆ క్రింది ఆఫీసరు, వారికి వారిక్రింది గుమాస్తాలు, బొట్రోతులు పోటీలుపడి పండ్లు, పూలు సమర్పించే దురలవాటు ఏటేటాది మలేరియా వ్యాధిలాగా, పైలేరియా రోగంలాగా పెరిగిపోతున్నదేతప్ప తగ్గడంలేదు.

1 తేది ఉదయానికల్లా నెల్లూరురోడ్లు పెళ్ళికళ సంతరించుకున్నాయి. జిల్లాలోని ప్రభుత్వ ఆఫీసులన్నీ ఇక్కడే ప్రత్యక్షమైనాయన్నా, అనవచ్చు. తమపై అధికార్లకు పండ్లు పూలు సమర్పించి మెహర్బానీ పొందడానికి ఉరకలువేసిరి. సూళ్ళూరుపేటలనుంచికూడా వచ్చేశారు అధికార మహాశయులు. కొందరు అధికారులు దర్పిచ్చి పూలమాలలు, ఆపిల్‌పండ్లు కొంటే; ఇంకొందరు తమకు తమక్రిందివారు సమర్పించిన ఫలపుష్పాదులను తీపుల్లో వేసుకుని దానికి ఖర్చు లేకుండా మెహర్బానీ కార్యం పూర్తి చేసుకున్నారు.

రాజకీయవాదుల ఇళ్ళుసైతం పూలగుట్టలతో, పండ్లబుట్టలతో నిండిపోయాయి. కొత్తగాగెల్చిన ఎమ్మెల్యేల గుడ్‌లుక్స్‌లో పడడానికి ఇటు అధికారులు, అటు ఛోటా నాయకులుకూడా ఎమ్మెల్యేలను పూలగుట్టలతో పూడ్చిపెట్టేశారు.

కాంట్రాక్టర్లు, వ్యాపారుల కార్లు కూడా టౌనులో దుమ్ములేపేశాయి. ఇంజనీర్లఇళ్ళకు, బిల్లులువ్రాసే గుమాస్తాలకు వారి వారిస్థాయికి సరిపడా రాసింకెత్తించేంతగా పండ్లురాశిపోశారు కాంట్రాక్టర్లు. 31 తేది సాయంత్రం నుంచే ఎ సి బొమ్మ నుంచి జె కె రెడ్డి ఇంటివరకు ప్రతి పది అడుగులకు ఒక పండ్లఅంగడి, పూలమాలలబండి వెలిశాయి. ఆ ఒక్క రోజు రెండు లక్షల రూపాయల విలువైన వ్యాపారం జరిగివుంటుందని అంచనా. కొన్నిచోట్ల రీ సైక్లింగ్ కూడా జరిగింది. కొందరు తెలివైనవారు తమకొచ్చిన పూలమాలలు, ఆపిల్స్ దొడ్డిదారినుంచి అంగళ్ళకు తరలించారు.

ఈ వికారపు వ్యసనం మన సంస్కృతిని ఎంతగా విషతుల్యం చేస్తున్నదో చెప్పలేము. నూతన సంవత్సరాదినాడు ఆత్మీయంగా, ఆప్యాయంగా శుభాకాంక్షలు చెప్పుకునే పద్ధతిపోయి, కాకాలుపట్టే విద్యలో గ్రాడ్యుయేషన్, పోస్టు గ్రాడ్యుయేషన్, పిహెచ్‌డిలకు పోటీపడుతున్నట్లు ప్రవర్తించే దశకు దిగజారిపోయింది; వ్యాపారమయంగా మారిపోయింది. కొందరు కాకారాయుళ్ళు మరీ కృతిమించిపోయి కాళ్ళకు దండాలుపెట్టి మరీ తమభక్తిని చాటుకున్నారంటే, ఈ న్యూయర్ వైరల్‌ఫీవర్ మన నవనాడులను ఎంతగా కృంగదీస్తున్నదో అర్థంచేసుకోవచ్చు.



స్వర్గీయ ప్రధాని ఇందిరాగాంధీ ఒకసారి నెల్లూరుజిల్లా పర్యటనకు వచ్చినపుడు అప్పటి ఎమ్మెల్యే ఒకరు పెద్ద రోజా పూలమాలవేసి కాళ్లకు దండంపెట్టబోతే- విదిలించి కొట్టడంతోపాటు - ఇటువంటి వెన్నెముకలేనివాళ్ళను నాదగ్గరకెందుకు తీసుకొనివస్తావని జనార్దనరెడ్డికి చీవాట్లు వేసింది. ఆ మహానాయకురాలి పేరుమీద గెల్చిన సాదాసీదా ఎమ్మెల్యేలు తమకాళ్లకు దండాపెట్టే ఛోటా నాయకులను నగించినట్లుచూసి, భుజంతట్టుతూంటే నాలోని దాక్కుడు కడుపులో దేవినట్లవుతున్నది.

* * *

ఈ న్యూఇయర్‌లో గ్రీటింగ్‌ల జోరు కూడా జాస్తిగానే వుండింది నెల్లూరులో! ఒకటోతేదీకి వారం ముందునుంచే టపాసులంగళ్ళలాగా పుట్టుకొచ్చాయి గ్రీటింగ్ కార్డులమ్మే షాపులు. బుక్ షాప్స్ అన్నింటిలో తాత్కాలికంగా పుస్తకాలఅల్మిరాలచే, కార్డులు పరిచేశారు. స్టోన్‌హౌస్‌పేటలో కొందరు వైశ్య సోదరీమణులు వంటావార్పులుపోను మిగిలినసమయాన్ని వృధా చేయడమెందుకనుకున్నారేమో, ఇళ్లముందే కార్డులంగళ్ళు తెరిచేశారు.

రూపాయినుంచి, ఇరవైఐదు రూపాయల వరకు రకరకాల, రంగురంగుల గ్రీటింగ్ కార్డులు అమ్మకానికొచ్చాయిసారి. ఈ ఏడాది స్పెషల్- మ్యూజికల్ గ్రీటింగ్

-8 వ పేజీలో


**ONIDA-JVC**

V.C. Rs; Colour T.Vs
Tape Recorders
Video Cassette Tapes
Authorised Dealers :
Phone: 5994




**SRIDEVI AGENCIES**

Near Corporation Bank,
Trunk Road, Nellore 524 001.
Authorised Stockists for Godrej Refrigerators

# అసంతృప్తి

(మొదటి పేజీ తరువాయి)

విశం కాలేకపోవడంతో మళ్ళీ యుద్ధ సన్నాహాలు చేసుకుంటున్నారు. ఈ పరిస్థితులలో కృష్ణమూర్తి స్పీకర్ వంటి పదవిని అలంకరిస్తే తనకు రాజకీయంగా వనవాసమే ప్రాప్తిస్తుందని భావించి విజయభాస్కరరెడ్డి ఆయనకు అడ్డం కొట్టారు.

స్పీకర్‌కు శ్రీ రామచంద్రారెడ్డి, అసెంబ్లీ లీడర్ ఉపనేతగా శ్రీ వేణుగోపాలరెడ్డి నియామకంలో చెన్నారెడ్డిపై మరొక రకమైన విమర్శ సైతం తలెత్తుతున్నది. ఎన్. టి. ఆర్. పాలనలో ఒకవర్గం పట్ల పక్షపాత ధోరణిలో వ్యవహరిస్తే, చెన్నారెడ్డి మరొక వర్గాన్ని చేరదీస్తున్నారన్న అపోహ ప్రబలుతున్నది. దురదృష్టకర పరిణామమిది. యాభైఏళ్ళ సుదీర్ఘ రాజకీయానుభవం కల్గిన చెన్నారెడ్డిగారి వంటివారిపై ఇటువంటి నిందలువేయడం సబబుకాకపోయినా - ఎన్‌టిఆర్ ఏడేళ్ల పరిపాలన వల్ల ప్రతి సమస్యనూ సంకుచిత దృష్టితో పరిశీలించే మనస్తత్వం ప్రబలిపోయింది రాష్ట్రంలో! అది మాసిపోయేంతవరకు ఇటువంటి అపోహలు, నిరాధారంగానే పుట్టడం సహజం; ఆ అలవాటు మానడానికి మరి కొంతకాలం పడుతుందికూడా!

మంత్రిత్వాలు రానివారి అలకలు యథాప్రకారం కొనసాగుతున్నాయి. చెన్నారెడ్డిగారు ఇప్పటిప్పుడు మంత్రివర్గ విస్తరణ చేసే ఆలోచనలోలేరు. బహుశా బడ్జెట్ సమావేశాలనాటికి ఆయన ఈ కార్యక్రమం చేపట్టవచ్చు. బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి ఆఖరువారంలో కాని ప్రారంభం కావు. అంతవరకు మంత్రిత్వాలు ఆశించేవారికి జాగరణ తప్పదు.

ఇక తెలుగుదేశం పరిస్థితి చూస్తే ఎన్టీరామారావు ఇంకా అహంకారాన్ని త్యజించలేకున్నారు. పార్టీసమావేశాలలో తానుఅధ్యక్షున్నన్నన్న అహంకార ప్రదర్శన అన్నే కొనసాగుతున్నది. ఎమ్మెల్యేలు పూర్వంవలె దీనిని సహించే స్థితిలో లేరు. తెలుగుదేశం శాసనసభ్యులలో పూర్వం తాము ఎన్టీఆర్ బొమ్మ పెట్టుకొని గెల్చామన్న అభిప్రాయం నేడులేదు; రామారావుకూడా మాటకొస్తే అది గుర్తుచేసి, ఎమ్మెల్యేలలో ఒక విధమైన 'గిల్టీ కాన్షస్' వృద్ధిచేసేవారు. ఇప్పుడాపరిస్థితి లేదు. గెల్చిన ప్రతి ఒక్కరూ అది తమ వ్యక్తిగత ప్రతిభ అనే అభిప్రాయంలో వున్నారు. ఎన్.టి.ఆర్‌కు ఎమ్మెల్యేలకు మధ్య మారిన పరిస్థితి తీవ్రమైన మానసిక దూరాన్ని పెంచుతున్నది. తిరిగి సాన్నిహిత్యం పెంచుకునేందుకు ఇరుపక్షాలవైపు నుంచీ యత్నాలు జరగకపోవడంతో, ఆ పార్టీలో ఒకవిధమైన స్తబ్దత, నిరాసక్తత రాజ్యం చేస్తున్నాయి.

అయితే, ప్రతిపక్షనాయకుడిగా అసెంబ్లీలో ఎక్కువకాలం గడపడం ఎన్‌టిఆర్ తత్వానికి విరుద్ధమని, ఆయన రాజకీయాలు వదలి వెళ్ళిపోతారని వచ్చిన వదంతులు వట్టివైపోయాయి. ముఖ్యమంత్రిగా వున్నప్పటివాటి ఉత్సాహం ఏ మాత్రం తగ్గకుండా అసెంబ్లీకి హాజరవుతున్నారాయన. ★

## జె కె రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

కాని దానికి డెమొక్రటిక్ పీపుల్స్ ఫ్రంట్ అనిపేరు పెట్టుకున్నారు...... ఎమ్మెల్యే శ్రీ జగపతిరావు ఫ్రంట్‌కు కన్వీనరుగా ఎంపికైనారు. శాసనసభాభవనంలో దీనికి ప్రత్యేకగది, చర్చలలో నిర్ణీతసమయం కేటాయింపువంటి సౌకర్యాలన్నీ లభిస్తాయి. బడ్జెట్‌వంటి చర్చలు జరిగేటప్పుడు జె.కె. రెడ్డికి ఫ్రంటు తరఫున చర్చ ప్రారంభించే అవకాశం లభిస్తుంది.

నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి స్వతంత్ర సభ్యుడుగా ఎన్నికైనప్పుడు యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ నాయకుడుగా వ్యవహరించేవారు; ఇన్నేళ్ళతర్వాత సభలో ఒక పార్టీకి నాయకుడిగా ఒక నెల్లూరు వాసి ఎంపికైన ఘనత జె.కె. రెడ్డికి దక్కింది. ఆయనకు మా అభినందనలు.

## సుబ్బరామిరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

రింది. సుబ్బరామిరెడ్డి మొన్న నెల్లూరు వచ్చినప్పుడు తనకు త్వరలో ఒక ముఖ్య బాధ్యత అప్పజెప్పబోతున్నారని అన్నారు; అది ఇదేనేమో!

దీనితోపాటు ఆయనకు రాష్ట్ర ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధ్యక్షపదవి కూడా లభించబోతున్నదని తెలుస్తున్నది. స్టేట్ మంత్రిహోదా కల్గిన ఈ పదవిలో ఇంతకాలం శ్రీ డి.వి.ఎస్.రాజు వుండేవారు.

సుబ్బరామిరెడ్డిగారి నైజానికి, వ్యాపార సాంస్కృతిక సంబంధాలకు అతికినట్లు సరిపోయే పదవులు ఈ రెండూ. ఎప్పి టిక్కెట్ట దాని కారణను గౌరవంగా తీర్చుకున్న సుబ్బరామిరెడ్డిగారికి మా అభినందనలు. ★

## బోయిభీమన్న

(8వ పేజీ తరువాయి)

ర్వేవన్నా కోరలుంటై, హైందవ సమాజం అనేక కులాలుగా శిథిలమైపోయింది.

'తెలుగు నేలపై మళ్ళీ బాలమురళి మధుర గానం' అనే శీర్షిక ఎంతో ఆనందం కలిగించింది. అకాడమీలను రద్దుచేసిన సందర్భంలో అందుకు నిరసనగా బాలమురళి తీసుకొన్న నిర్ణయం చాల గొప్పది. ఆమాత్రం ఆత్మాభిమానాన్ని మరే కళాకారుడూ ప్రదర్శించలేకపోయాడు. అకాడమీలను రద్దు చేయరాదని విధానపరిషత్‌లో నేను చేసినవాదాలు మీరు ప్రత్యక్షంగా చూసినట్టివే. సంగీత సాహిత్యాలనూ, ఇతరకళలనూ సృష్టించగలిగినట్టివి స్వతంత్ర ప్రతిపత్తిగల అకాడమీలే. యూనివర్శిటీలుకావు. కనుక ఆంధ్రలో అకాడమీల పునరుద్ధరణకు వీలయినంత కృషి చేయవలసిందిగా మీకు నా అభ్యర్థన.

ఆత్రేయ నాటకాలపై వెంకటసుబ్బయ్యగారి పరిశీలన బాగుంది. ఇదే విధంగా ఈ శతాబ్దంలో వచ్చిన గొప్ప రచనలను కొన్నింటిని ఏరుకొని క్రమంగా వాటిపై పరిశీలనావ్యాసాలనుప్రకటించడం ఒక విధానంగా పెట్టుకోవడం బావుంటుందని నా ఉద్దేశం.

''పటాలను తొలగించండి'' అంటున్న వరదరాజులుగారి లేఖ ఒక పెద్ద బాధగానే ప్రకటించదగినట్టిది. ఏ నాయకుడు అధికారంలోనికి వస్తే ఆ నాయకుడి ఫోటోలతోనూ, క్యాలెండర్ చిత్రాలతోనూ ఆఫీసు గదులను నింపడం ఒక దుష్టసంప్రదాయం. ప్రజాస్వామికంలో ఓటర్లే రాజులు కదా! ఓటర్ల దయాధర్మభిక్షంగా అధికారపీఠం ఎక్కిన నాయకుడు చక్రవర్తి అవుతాడా? దేశం నిండా ఎక్కడచూచినా ఆ నాడు ఎన్. టి. ఆర్. గారి రంగుల బొమ్మలు, కటౌట్లు మహాగాడిగా, బీభత్సంగా అసహ్యంగా గుప్పుమన్నై. వాటన్నిటినీ ఊడదీసిపారేసి వీధులనీ, ఆఫీసుగదులనీ పరిశుభ్రపరచడం తక్షణకర్తవ్యం. ఆయన చేసిన అనేక చట్టాలను రద్దుచేయవలసిన అవసరం కూడా వుంది. విధానపరిషత్తు సభ్యులుగా మీకు ప్రత్యక్షానుభవం వుంది కనుక, ఒక్కొక్క సమస్యను తీసుకొని, కూలంకషంగా చర్చించి పరిష్కారమార్గాలను సూచిస్తూ వుండవలసిందిగా ప్రార్థన.

హైదరాబాదు — బోయిభీమన్న

## నెల్లూరు ముచ్చట్లు

(6వ పేజీ తరువాయి)

### నెల్లూరు బజారు

| | |
|---|---|
| మొలగొలుకు (9672) పుట్టి | 1900.00 |
| ,, క్రొత్తవి | 1700.00 |
| ,, (9674) | 2800.00 |
| ఐ. ఆర్. 20 | 1800.00 |
| మొలగొలుకు బియ్యం (70 కి) | 270.00 |
| బంగారం సవర (8 గ్రా) | 2680.00 |
| వెండి (10 గ్రా) | 71.00 |

### నీటిమట్టం

| | |
|---|---|
| సోమశిల రిజర్వాయరు | 18.85 టి.ఎం.సి. |
| కలిగిరి రిజర్వాయరు | 19 . 2 అ. |
| సర్వేపల్లి ,, | 11 . 1 అ. |
| నెల్లూరు చెరువు | 16 . 0 అ. |

★




